ధార్మిక ప్రచారకులు, బోధకులకు

# విన్నపాలు

కూర్పు

ఖుర్షీద్ అహ్మద్ అన్వర్

అనువాదము

షేక్ ఇబ్రాహీమ్ నాసిర్


ప్రచురణ

వకాలతె మాల్ తహరీకె జదీద్ అంజుమన్ అహ్మదియ్యా

ఖాదియాన్ - భారత్

بسم الله الرحمن الرحيم

اَمْ حَسِبْتُمْ اَنْ تَدْخُلُوالْجَنَّةَ وَلَمَّا يَأْتِكُمْ مَثَلُ الَّذِيْنَ خَلَوْمِنْ
قَبْلِكُمْ مَسَّتْهُمُ الْبَأْسَآءُ وَالضَّرَّآءُ وَزُلْزِلُوْ حَتّٰى يَقُوْلَ الرَّسُوْلُ وَالَّذِيْنَ
اٰمَنُوْ مَعَهٗ مَتٰى نَصْرُ اللّٰهِ اَلَآ اِنَّ نَصْرَاللّٰهِ قَرِيْبٌ۔

(అల్ బఖరహ్ : 215)

*శ్రీయుతులు నాజిర్ సాహెబ్ ఇస్లాహ్ వ ఇర్షాద్ ఆదేశానుసారము తహరీకె జదీద్ ప్రతినిధిగా తమ విద్యను పూర్తి చేసికొని, జామిఅ అహ్మదియ్య, జామిఅతుల్ ముబష్షిరీన్ విద్యార్థుల సంయుక్త పది రోజుల రిఫ్రేషర్ తరగతిలో* ***12*** *ఆగస్టు* ***2009*** *నాడు ఈ సేవకుడు ప్రవేశపెట్టిన విన్నపములను ప్రచార, శిక్షణ రంగములో నున్న వారి ఉపయోగార్థము నజారత్ నష్రో ఇషాఅత్ అనుమతితో కరపత్రము రూపములో ప్రచురించబడుచున్నది. అల్లాహ్ ఈ ప్రయత్నమును స్వీకరించుగాక! సత్ఫలితాలు అందించుగాక! ఆమీన్*

సేవకుడు

***ఖుర్షీద్ అహ్మద్ అన్వర్***

వకీలుల్ మాల్ తహరీకె జదీద్ – ఖాదియాన్

ప్రియమిత్రులారా! సందేశహరులచే స్థాపించబడిన ఆధ్యాత్మిక సమాజములకు వివిధములైన పరీక్షలు, ఆపదలు సంభవించుట ప్రతి ధార్మిక సమాజములో ఆనవాయితిగా వచ్చుచున్న అల్లాహ్ పద్ధతి. అంతదూరమెందుకు ఇస్లాం ప్రారంభ కాలముపైనే దృష్టిసారించినచో విగ్రహారాధనా, అపమార్గములో చిక్కుకున్న వారిలో ఏకేశ్వరుని పతాకమెగురవేయుటకు హజ్రత్ ముహమ్మద్

ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం, ప్రాణాలర్పించువారి అనుయాయులకు నిరంతరము చేయవలసి వచ్చిన వివిధములైన త్యాగాల నిదర్శనము గడిచిన సందేశహరులు, వారిచే స్థాపించబడిన సమాజములలో వెతికినా దొరకదు. నిర్ధన, నిస్సహాయ పరిస్థితులలో కూడ సహాబాలు కాలిడిన సన్మార్గము నిస్సందేహముగా వారిని భూమి నుండి ఆకాశమునకు చేరవేయు ప్రకాశవంతమైన మార్గమై యుండెను. కాని దానినధిరోహించుట సులభతరమైన కార్యము కానేకాదు. మక్కా నుండి వెళ్ళి ఒకప్పుడు తాయిఫ్ రక్తసిక్తములైన వీధులలో, మరొక్కప్పుడు షోయెబ్ అబీ తాలిబ్ లో ఏకాంతములో అనేక సంవత్సరములు ఆకలికి గురై గడిపిన మార్గమది. మక్కా నుండి తిరస్కరించబడి కష్టనష్టములకు లోనై మదీనా వైపు సాగిన మార్గమే ఆ మార్గము. బదర్ మైదానము నుండి ఉహద్, హునైన్, కందకముల బలిదాన స్థలము వరకు పోవు మార్గమది. ఆ మార్గమునందే ఆకలికి గురైన "సుఫ్ఫా" వాసులు గుడారములు వేసిన "మస్జిదె నబ్వీ" కూడ యుండెను. ఏకేశ్వరుని, సందేశహరుని సేవకుల ఏమియులేని సమూహమునకు నాయకులు, సృష్టికి కారకులు, ప్రపంచానికి గౌరవకారకులైన హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుండిరి. اَلَآ اِنَّ نَصْرَاللّٰهِ قَرِيْبٌ అను పిలుపు ఆకాశము నుండి వచ్చినప్పుడు, రోమ్, పారశీక రాజ్యములు ఈ దిక్కుమాలిన వారి అధీనము చేయబడిన దృశ్యమును ప్రపంచము చూసెను. వారి రాజ్యకోశాగారములు ఆకలితో అలమటించు నిలువ నీడ లేని ఈ యస్రబ్ వాసుల అధీనము చేయబడినవి. మస్జిద్ నబ్వీ లో రోజుల తరబడి ఆకలితో బాధపడు హజ్రత్ అబూహురైరా రజియల్లాహు తాలా అనుహు వజ్రవైఢూర్యములు అమర్చబడిన పారసీక రాజ్యపు చేతి రూమాల్ పై ఉమ్మివేయు చారిత్రాత్మక సంఘటన అల్లాహ్ ప్రత్యేక మహిమ. వారు కన్నీరు

కార్చుచు తమ నాయకుల పై అసంఖ్యాక దురూద్ వ సలాం అర్పించిరి.

ప్రియమిత్రులారా! అల్లాహ్ వైపు నుండి నియమితులైన వారి అనుయాయులకు పీడనము, ఆపదలు, పరీక్షలకు గురిచేయనిదే అభివృద్ధి, బహుమతులు దొరకవని సర్వధర్మ చరిత్ర నిరూపించినప్పుడు ఇస్లాం పునరుద్దరణ కొరకు నియమితులగు ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పోలికలుగల, సంపూర్ణముగా తమను వారికి అంకితమొనర్చిన సయ్యదనా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి అనుయాయులు అల్లాహ్ ఈ పద్ధతితో దూరముండుట సాధ్యమా? కనుక వారు కూడ ప్రపంచమునందు ఇస్లాం ను స్థాపించుట తమ అనుయాయులకు వెనుకాడక నిరంతరము త్యాగములు చేయుతు ముందుకు సాగవలెనని ఆహ్వానించిరి.

ఇట్లు నుడివిరి. “సత్యము గెలుపొందును. ఇస్లాం కొరకు పూర్వపు అభివృద్దుల రోజు వచ్చును. పూర్వము విరాజిల్లునట్లు సూర్యుడు మరల విరాజిల్లును. కాని ఇపుడేకాదు. ఎందుకనగా మనము ప్రాణత్యాగాలు చేయుచు దాని ఆవిర్భావము కొరకు సర్వ సౌఖ్యములను త్యజించి, ఇస్లాం గౌరవార్థము సర్వ అవమానములను భరించనంతవరకు ఆకాశము దానిని ఆపును. ఇస్లాం పునరుద్దరణ మనతో పరిహారము కోరుచున్నది. అదేమి? ఈ మార్గమునందే మన మరణము, ఈ మరణముతో ఇస్లాం జీవితము, ముస్లింల జీవితము, సజీవమైన అల్లాహ్ తేజస్సు ముడిబడియున్నది.” (ఫతెహ్ ఇస్లాం–పేజి. 10)

ప్రియమిత్రులారా! నేను ప్రారంభములో పఠించిన అల్‌బఖరహ్ పవిత్ర సూక్తి 215 లో కూడ అల్లాహ్ ఈ పద్ధతినే వివరించబడినది. అదేమనగా సందేశహరులు, వారి అనుయాయులు సదా ఆపదలు, కష్టనష్టములకు గురి అగుదురు. వాటి వెనుక విశ్వాస సమాజము నిండుమనస్సుతో అల్లాహ్ మార్గములో పయనించి అతనికే అంకితమై అతని ప్రేమను పొందుటకు

పోటీపడుచు అసాధారణ స్థితులలో అల్లాహ్ మహిమలను, అతని సహాయ సహాకారాలను చూచి వారి విశ్వాసము పెరుగు అంశము దాగియుండును. రెండవది సత్యము, యదార్థమును నిరాకరించు వారిలో దూరదృష్టి గలవారు దిశామార్గము పొందు అవకాశము కూడ గలదు. సత్యము అందిన తరువాత కూడ స్వీకరించని దురదృష్టవంతులు వారికి కర్మలానుసారము ఫలితము పొందుటకు ఆస్కారముండును.

అల్లాహ్ ఈ పద్ధతి ప్రకారము అహ్మదియ్య సమాజము పై కూడ స్థాపించబడిన నాటి నుండే పరీక్షల, కష్టనష్టముల కఠినాతికఠినమైన కాలములు దాపురించినవి. వాటిలో చాలా కఠినమైన కాలము 1934లో అహ్మదియ్య సమాజమును పూర్తిగా రూపుమాపు మజ్లిసె ఎహరార్ శపథమొకటి. అప్పుడు మజ్లిసె ఎహరార్ సంబంధీకులు, అహ్మదియ్య సమాజ బద్ధ శత్రువు లాహెూర్ పత్రిక "జమీందార్" సంపాదకులు జఫర్ అలి ఖాన్ ఇట్లు వ్రాసిరి.

"ఖాదియాని గోపురము, దాని స్థాపికులు, అతని సమాజము పూర్తిగా నశించి పోవును. ఇదంతయు మనము మన కండ్లతో చూచెదము."
(జమీందార్ లాహెూర్:మే. 2. 1935)

అహంకారమును ప్రదర్శించుచు మజ్లిసె ఎహరార్ నాయకులు ఇదియును బొంకిరి.

"అహ్మదీయులను రాజకీయ పరంగా ఇబ్బందులకు గురిచేయు ప్రణాళిక ఇక మేము సిద్ధపరిచినాము. ఫలితముగా వారు వెనుదిరుగుదురు లేదా నాశనమైపోవుదురు. దీనిని తొందరలో అమలు చేయుదుము. మాకు సహాయ సహాకారాలందించు పెద్ద పెద్ద నాయకులున్నారు." (అల్‌ఫజల్, ఫిబ్రవరి–1935)

స్వయముగా మజ్లిసె ఎహరార్ అధ్యక్షులు సయ్యద్ అతావుల్లాహ్

షాహ్ బుఖారి ఇట్లు ప్రకటించిరి. "మిర్జాయియ్యత్‌ను ఎదురించుటకు చాలా మంది ముందుకు వచ్చిరి. కాని నా ద్వారా ఇది నాశనమైపోవాలని అల్లాహ్ అభీష్టమైయుండెను." (సయ్యద్ అతావుల్లాహ్ షాహ్ బుఖారి జీవిత చరిత్ర, రచయిత ఖాన్ కాబులీ-పేజి-100)

ఇదియు బొంకిరి. "ఓ మసీహ్ గొర్రెలారా! మీతో ఎవరూ ఢీకొనలేదు. మీరు ఇప్పుడు ఎదురించువాడు మిమ్ములను తునాతునకలు చేసివేయును." (సయ్యద్ అతావుల్లాహ్ షాహ్ బుఖారి జీవిత చరిత్ర, రచయిత ఖాన్ కాబులీ-పేజి-39)

భారత దేశ కోట్లాను కోట్ల ముస్లిముల పూర్తి సహాయ సహకారాలు, అప్పటి ప్రభుత్వ దూరదృష్టి లేని అధికారుల అండదండలతో శక్తిని కూడగట్టుకొని, ఖాదియాన్ సమీపములోని రజాదహ్ అను గ్రామము నందు వారు 21 నుండి 23 అక్టోబర్ 1934 వరకు సభను ఎర్పాటు చేసి ఆగ్రహవేశాలు పుట్టించు ఉపన్యాసములు చేసి పంజాబ్ వాతావరణమును కలుషితమొనర్చిరి. ఫలితముగా పరిస్థితులను చక్కదిద్దుటకు గురుదాస్‌పూర్ జిల్లా మెజిస్ట్రేట్ రెండు మాసముల కొరకు ఖాదియాన్‌లో 30 జనవరి 1935న సెక్షన్ 144 విధించెను. ఎహరారీల దౌష్ట్యము, నిరంతరము పంజాబ్ ప్రభుత్వ అన్యాయ వ్యవహారముతో ప్రతి అహ్మదీ లోలోన కృంగిపోవుచుండెను. పరిస్థితులు, జమాఅత్ నియమ నిబంధనలు వారి చేతులు కట్టివేసి యుండెను. పీడనము ప్రబలిన ఇట్టి పరిస్థితులలో అహ్మదీయ జమాఅత్ రెండవ ఖలీఫా ఎహరారీలకు, వారి సహాయకులనుద్దేశించి ఇట్లు నుడివిరి.

"మీరందరు కలిసి కట్టుగా రాత్రింబవళ్ళు పన్నాగములు పన్ని వాటిని అమలు పరచుడు. సర్వశక్తులనుపయోగించి అహ్మదియ్యత్‌ను రూపుమాపుటకు పూనుకొనుడు. అయినను మీరందరు అవమానమునకు లోనై

పరాజయమునొంది మట్టిలో కలిసి నాశనమైపోవుదురని, నన్ను, నా సమాజముకు అల్లాహ్ జయమునందించునని జ్ఞప్తియందుంచుకొనుడు. ఎందుకనగా అల్లాహ్ నన్ను నడిపించు మార్గము గెలుపొందుమార్గము. నాకు బోధించు బోధ జయమునందించును. నేను అవలంభించు సాధనములు అతని అనుగ్రహముతో సత్ఫలితములిచ్చునదైయున్నది. అతని పోటీలో నున్న మా శత్రువుల పాదముల నుండి భూమి జరుగుచున్నది. వారి అపజయము వారి దరిజేరునట్లు చూచుచున్నాను. వారెంత పన్నాగములు పన్నుచు నినాదములు చేయుచున్నారో అంతే స్పష్టముగా వారి మరణము గోచరించుచున్నది." (అల్‌ఫజల్, 30-మే-1935)

కనుక అల్లాహ్ మహిమల ఫలితముగా రెండు మాసములు కూడ గడవక ముందు స్థితిగతులు తారుమారై లాహెూర్‌లోని షహీద్‌గంజ్ మస్జిద్ వాదములో 22 జులై 1935 సంవత్సరమున ముస్లింలతో ఎహరార్ చేసిన ద్రోహము బహిర్గతమైనది. వారు తమను బలపరిచిన వారిలో కూడ అవమానమునకు గురై అపకీర్తి పాలైరి. చేయునది లేక స్వయముగా సయ్యద్ అతావుల్లాహ్ షాహ్ బుఖారి ఇలా ఒప్పుకొనిరి.

"వాస్తవమేమనగా ఎహరారీలు సర్వశక్తి సంపన్నులై గొప్ప త్యాగములు చేసినను దురదృష్టవంతులు వారి పరిస్థితి ప్రాణత్యాగాలు చేసినను ప్రతి యుద్ధములో ఓడిపోయిన జాతి వలె నున్నది." (సయ్యద్ అతావుల్లాహ్ షాహ్ బుఖారి జీవిత చరిత్ర, రచయిత ఖాన్ కాబులీ-పేజి-163)

ఒక ఎహరారీ చరిత్రకారుడు ఎహరార్ స్థితిగతులను ప్రస్తావించుచు ఇట్లు వ్రాసెను.

"జంతువుల వలె కష్టపడి జీవించుట, కీటకముల వలె మరణించుట మన జీవిత లక్ష్యము. చద్ది పులుసు పొంగునట్లు మనము లేతుము. మూత్ర

బురుగువలే కూర్చుందుము.” (ఎహరార్ చరిత్ర–పేజి–152)

ఎహరార్ మాజీ కార్యదర్శి సైఫి కాశ్మీరీ ఇట్లు వ్రాసిరి. “భాగస్వామ్యము లేని అల్లాహ్ ప్రమాణము, అతని అబద్దపు ప్రమాణము చేయుట భ్రష్టుని పని, మిర్జాయియ్యత్ లేదా ఖాదియానియ్యత్ కు వ్యతిరేకముగా మజ్లిసె ఎహరార్ పన్నిన పన్నాగములు, చేసిన ప్రచారము మొత్తము కేవలము ముస్లిముల నుండి చందాలు వసూలు చేయుటకు, కౌన్సిల్ ఎన్నికలలో ఓట్లు పొందుటకు మాత్రమే నుండెనని నిస్సందేహముగా నిఖ్ఖచ్చిగా చెప్పుచున్నాను.”
(జమీందార్ పత్రిక– 28 ఆగస్టు 1936)

జమీందార్ సంపాదకులు మౌల్వీ జఫర్ అలి ఖాన్ ఒకప్పుడు ఎహరార్ సహాయకులుగా నుండిరి. వారు ఇట్లు వ్రాసిరి. “కేవలము ముస్లిములను నాస్తికమైన కాంగ్రెస్ వడిలో పడవేయుట మాత్రమే మజ్లిస్ ఉద్ధేశముండెను. కాని అవమానకరమైన ఈ భారమును ముస్లిములు మోయలేకపోయిరి. మోయరు కూడ ఇన్షాఅల్లాహ్.” (జమీందార్ లాహెూర్ 13 జనవరి 1947)

ఫలితముగా అభిమానము గల అల్లాహ్ ఎహరార్ ను అవమానము, అపవాదములో పడవేసి అపజయము నొందునట్లు చేసి ముస్లింల ముందు తల ఎత్తుటకు కూడ ఆస్కారము లేకుండా చేసెను. వరుసగా రెండేళ్ళు ఎహరార్ కేంద్రమైన లాహెూర్‌లో ఎట్టి సభ ఏర్పాటు చేయుటకు వారు తావివ్వలేదు. మరో వైపు గౌరవ ప్రదమైన, తన వైపు నుండి నియమితులైన ఖలీఫా ద్వారా జమాఅత్‌లో ఒక మహత్తర కట్టుదిట్టమైన “తహరీకె జదీద్” అను ప్రణాళికను శాశ్వతముగా నెలకొల్పి ప్రపంచములో జమాఅతె అహ్మదియ్య గౌరవ మర్యాదలను పెంచెను. 23 నవంబర్ 1934 నాడు ఖలీఫతుల్ మసీహ్ త్యాగము, బలిదానములతో కూడిన ఇరువది ఏడు అంశముల సంచలనాత్మక, చరిత్రాత్మకమైన ఒక ఉద్యమము జమాఅత్‌లో ప్రవేశ పెట్టిరి. దాని ఉద్ధేశములు,

అవసరములు విశదీకరించుచు ఇట్లు నుడివిరి. "అందరి వద్దకు చేరుటకు మనకు మానవ బలగమవసరము. ధృడ సంకల్పము, సహనమవసరము. అల్లాహ్ సింహాసనమును కదిలించు ప్రార్థనలవసరము. ఈ మొత్తము అంశముల మిశ్రమమే "తహరీకె జదీద్".

(అల్ ఫజల్-సంపుటి 30, పేజి 280)

ద్వితీయ ఖిలాఫత్ శుభములతో కూడిన సిల్వర్ జూబ్లీ 1939 వార్షిక మహాసభ ఖాదియాన్ ముగింపు సమావేశములో హుజూర్ "నిజామె నౌ" అను శీర్షికతో ఒక బ్రహ్మాండమైన ప్రసంగము చేసిరి. అందులో ఇట్లు నుడివిరి.

"తహరీకె జదీద్ అనగా నేమి ? అల్లాహ్ సన్నిధిలో భక్తితో మొక్కుబడి చెల్లించుట. వసియ్యత్ ద్వారా నీవు ప్రపంచములో నెలకొలుపగోరు ప్రణాళిక వచ్చుటలో సమయము పట్టును. కనుక దాని ఒక చిన్న రూపము "తహరీకె జదీద్" ద్వారా ప్రవేశపెట్టబడును. ఎందుకనగా "వసియ్యత్" ప్రణాళిక బలము పుంజుకొనునంతవరకు దీని ద్వారా సమకూర్చబడు కేంద్ర సంపత్తి ద్వారా ప్రచారమును వ్యాపింపజేయవచ్చును. ప్రచారము నుండి వసియ్యత్‌ను వ్యాపింపజేయ వచ్చును. నిజమునకు తహరీకె జదీద్, వసియ్యత్ తర్వాత వచ్చినది. అయినను దానికి ముందు వచ్చినది. తహరీకె జదీద్‌లో పాల్గొను ప్రతివ్యక్తి వసియ్యత్‌ను వ్యాపింపజేయుచు "నిజామె నౌ" నిర్మాణమునకు సహాయపడును. కనుక ఓ మిత్రులారా! వసియ్యత్ చేసినవారు నిజామె నౌ పునాది వేసినవారగుదురు. అనగా అది వారి, వారి కుటుంబ సభ్యుల కొరకు భద్రత పునాది రాయి అగును. తహరీకె జదీద్‌లో పాల్గొను ప్రతివాడు వసియ్యత్‌ను వ్యాపింపజేయుటకు పునాది వేసినవాడగును. ప్రపంచ నవీన ప్రణాళిక ధర్మమును రూపుమాపి చేయబడుచున్నది. మీరు తహరీకె జదీద్, వసియ్యత్ ద్వారా ధర్మమును కాపాడుచు దాని కంటే ఉత్తమమైన ప్రణాళికను

స్థిరపరచుడు. కాని తొందరపడుడు. పరుగులో ముందుకు సాగినవాడే గెలుపొందును. ..... నేను ప్రార్థింతును. ఆ ప్రణాళిక నుండి ప్రపంచము లాభము పొంది, అనాగరిక, అసభ్యపురమనబడు ఖాదియాన్ నుండి వెళ్ళినకాంతి ప్రపంచములో అంధకారమును తొలగించెనని, ప్రపంచములోని మూఢత్వమును రూపుమాపి, ప్రపంచములోని బాధలను, దు:ఖములను హరింపజేసెనని, చిన్న, పెద్ద, ధనిక, బీద తారతమ్యము లేకుండ అందరు పరస్పరము ప్రేమానురాగాలవలంభించి కలిసిమెలిసి జీవించు భాగ్యము ఈ ప్రణాళిక ప్రసాదించెనని మొత్తము ప్రపంచము తప్పక అంగీకరించును."
(అన్వారుల్ ఉలూమ్- సంపుటి-16,పేజి 600 నుండి 602)

ప్రియ మిత్రులారా! తహరీకె జదీద్ జయవిజయాలు అహ్మదియ్య చరిత్రలో ప్రకాశవంతమైన అంశము. ఇది కేవలము జమాఅత్ క్రియాశీల జీవితములో విప్లవమును పుట్టించడమే గాక ఇతర దేశాలను జయించుటకు కూడ ద్వారాలను తెరిచివేసెను. ఫలితముగా అతి చిన్నదైన పవిత్ర మసీహ్ ఆ జమాఅత్ ఈ రోజు అల్లాహ్ అనుగ్రహముతో ప్రపంచములోని 195 దేశాలలో తన సందేశమును బాహాటముగా నిరంతరము చాటుచున్నది. అల్ప సంఖ్య గల ఈ ఆధ్యాత్మిక జమాఅత్ ను దీని వ్యతిరేకులు ఖాదియాన్ వీధులలోనే నాశనము చేయుటకు బెదిరించుచుండిరి. నాస్తికము, అవిశ్వాసమునకు ఆలవాలమైన ప్రదేశాలలో జమాఅతె అహ్మదియ్య 15877 మస్జిదులు, 2011 క్రియాశీల ప్రచార కేంద్రాలను నెలకొలిపి, ప్రపంచ 69 భాషలలో పవిత్ర ఖురాన్ అనువాదముల ప్రచురణ, ముస్లిం టెలివిజన్ అహ్మదియ్య ఇంటర్నేషనల్ (M.T.A) 5 చానల్స్, 3 శక్తివంతమైన రేడియో స్టేషన్లు నిరంతరము 24 గంటలు ప్రసారము చేయుచున్నది. నవీన పద్ధతులలో పనిచేయు 12 ప్రింటింగ్ ప్రెస్సులు, 41 వైద్యశాలలు, 510 పాఠశాలలు, కాలేజీలు, 13 అహ్మదియ్య

విశ్వవిద్యాలయాలు, హ్యుమేనిటి ఫస్ట్ అను జమాఅత్ సంక్షేమ సంస్థ 28 దేశాలలో U.N.O లో రిజిస్ట్రేషన్, ప్రపంచ వ్యాపితమైన అహ్మదీయుల ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరచుట మొదలగు కార్యములు నిస్సందేహముగా సయ్యదనా హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు చే స్థాపించబడిన తహరీకె జదీద్ ద్వారా కలిగిన పుణ్య ఫలితాలు. తీక్షణమైన ఎహరారీ వ్యతిరేక తుఫాన్ గర్భము నుండి పుట్టి, భారత దేశపు బీద సాద అహ్మదీయుల త్యాగాలతో శీఘ్ర గతిలో పెరిగి చూచుచుండగానే అహ్మదీయుల శత్రువుల మొత్తము పన్నాగములను నాశనమొనర్చెను. ఎహరార్‌ను, దాని ఈ ఘోరమైన అపజయమును, ఆశ్చర్యకరమైన అహ్మదియ్య విజయమును తెలియజేయుచు లాహూర్ పత్రిక జమీందార్ సంపాదకులు మౌల్వి జఫర్ అలీ ఖాన్ ఇట్లు ప్రకటించిరి.

"అహ్మదీయుల వ్యతిరేకతను అడ్డము పెట్టుకొని ఎహరార్ చాలా వరకు లాభము పొందిరి. కేవలము ధన లాభము పొందుటకు ఎహరార్ అహ్మదీయుల వ్యతిరేకతకు పూనుకొనిరి. ఖాదియానియ్యత్ ను అడ్డు పెట్టుకొని బీదసాద ముస్లిముల చెమటోడ్చి సంపాదించిన దానిని మ్రింగుచున్నారు. ఎవరైనా ఈ ఎహరారీలతో ఇట్లు ప్రశ్నించిన బాగుండేది. ఓ మహానుభావులారా! ముస్లింలను మీరు సవరించినదేమి? ఇస్లాం కొరకు మీరు చేసిన సేవ ఏమిటి? మీరు కొంతైనా ఇస్లాం ప్రచారం చేసితిరా? జవాబు నిరాకరణ తప్ప మరేమి ఉండదు. ఓ ఎహరారీయులారా! చెవులు బాగా విప్పి వినుడు, మీరు మీ సహాయకులు పునరుత్థానము వరకు కూడ మిర్జా మహమూద్‌ను ఎదురించలేరు. మిర్జా మహమూద్ వద్ద పవిత్ర ఖురాన్ గలదు. ఖురాన్ జ్ఞానము గలదు. మీ వద్ద బూడిద కూడ లేదు. మిర్జా మహమూద్‌తో అతని ఒక సైగతో ప్రాణ, సర్వస్వము త్యాగము చేయు సంఘముగలదు. మీ వద్ద

ఏమున్నది? బూతులు, తిట్లు తప్ప. విశ్వాసఘాతకులు మీరు. మిర్జా మహమూద్ వద్ద మత ప్రచారకులున్నారు. వివిధ విద్యా నిపుణులున్నారు. ప్రపంచములోని ప్రతి దేశములో అతని పతాకము రెపరెపలాడుచున్నది.”

(ఏక్ ఖౌఫ్‌నాక్ సాజిష్, రచయిత మౌల్వి అజ్‌హర్ అలీ సెక్రటరీ ఎహరారుల్ ఇస్లాం–పేజి–195)

ప్రియమిత్రులారా! తహరీకె జదీద్ తమ 75 సంవత్సరముల ప్రయాణములో పొందిన విజయములు మన వ్యతిరేకుల దృష్టిలో అద్భుతమైనను అవి గమ్యస్థానమని ఎన్నటికి నిర్ధారించలేము. ప్రపంచమునందు ఇస్లాం ఆధ్యాత్మిక స్థాపన, విజయాలే తహరీకె జదీద్ ముఖ్య ఉద్దేశము. దాని ప్రాప్తి కొరకు చాలా పొడుగాటి ప్రయాణం చేయవలసియున్నది. కనుక ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అనుహు ఇట్లు నుడివిరి.

“మనము ప్రపంచమంతట ఇస్లాం ప్రచారము చేయవలసియున్నది. అంతట హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రభుత్వమును స్థాపించవలసియున్నది. ఈ కార్యము కొద్ది రోజులది కానేకాదు, శాశ్వతమైనది. ఇస్లాం యుద్ధమును మనము కడతేర్చవలసియున్నది. అల్లాహ్ ఆ దినమును అతి తొందరలో తేనున్నాడు. ... ప్రాణాలర్పించుటకు ముందుకు రావలసియున్నది. నాస్తికము గెలుపొందును. మనము మరణింతుము లేదా నాస్తికము అంతమగును. మనము గెలుతుము. మరే మార్గము లేదు.

ఆ విధముగనే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహిమహుల్లాహు తాలా ఇట్లు నుడివిరి.

‘‘నిర్విరామ కార్యమొనరించుట అవసరము. అంతముకాని త్యాగాలవసరము. అసంఖ్యాక విజ్ఞులవసరము. అంతులేని ధన శక్తి అవసరము.

......యూరప్ పర్యటనలో నేను నిరంతరము ఆలోచించితిని. కాని జమాఅత్‌లోని ఒక వర్గము కష్టకాలములో చేయవలసిన త్యాగములు చేయక మైమరచి యున్న విషయము నన్ను దు:ఖసాగరములో ముంచివేసినది. (అల్ ఫజల్-2-అక్టోబర్-1992)

ఇదియుననిరి. "జమాఅత్‌లో ప్రపంచ వ్యామోహము ప్రబలుచున్నది. ప్రస్తుతము మనకున్న సాధనములు ఈ విధముగనే నున్నచో మనము ప్రపంచ అవసరాలను పూర్తి చేయుట సాధ్యము కానిపని. ఒక U.S.S.R నే తీసుకొనిన అదిఎంత విశాలమైనదో దాని అవసరాలు కూడ అంతే అధికములు. ప్రస్తుతమున్న సాధనములన్ని ఉపయోగించినను దాని అవసరాలు పూర్తి కాలేవు. (ప్రసంగము-టొరంటో-కెనడా)

కనుక జమాఅత్‌లోని ప్రతి ఒక్కని హృదయములో దినదినాన పెరుగు తహరీకె జదీద్ అవసరాలను పూర్తి చేయుకోరిక జీవింపజేయుట ప్రచారకులుగా, శిక్షకులుగా మీ బాధ్యత. జమాఅత్ ఖలీఫాలు జారీ చేసిన ఉద్యమాలన్నింటిలో కేవలము తహరీకె జదీద్‌నకే ప్రత్యేకత గలదు. దీని స్థాపకులు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు దీనిని గొప్ప యుద్ధమని, దీనిలో పాల్గొనిన వారిని బదర్ యుద్ధములో పాల్గొనిన సహాబా పుణ్యమునకు అధికారులని నిర్ధారించిరి. ఇతర తాత్కాలిక చందాలన్నింటిలో దీనిని తప్పనిసరైన చందాగా పరిగణించిరి. దీనినే ఇట్లు వివరించిరి.

"తహరీకె జదీద్‌లో మనస్ఫూర్తిగా పాల్గొను వారికి అల్లాహ్ తన సమీప స్థానమునొసంగును. ఎందుకనగా వారు అల్లాహ్ ధర్మమును పునరుద్ధరించుటకు, అతని పతాకమును ఎగురవేయుటకు దానిలో పాల్గొనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యత్వాణిని పూర్తి చేయుటలో పాల్గొనుచున్న చురుకైన, శక్తివంతమైన సైన్యమిదే."

(ఉన్నీస్సాలా కితాబ్-పేజి-21)

ఇదియుననిరి.

"హజ్రత్ మసీహె మౌవూద్ అలైహిస్సలాం భవిష్యత్వాణి ప్రకారము ఇస్లాం గెలుపు పునాది, అహ్మదియ్యత్ పురోగమనము, ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నామమును పునరుద్ధరించు పునాది మొదటి రోజు నుండే తహరీకె జదీద్ ద్వారానే జరుగునని నిర్ధారించబడినది. కనుక పోటీపడి ఇందులో పాల్గొనువారు ధన్యులు. ఎందుకనగా వీరు ఇస్లాం చరిత్రలో గౌరవ మర్యాదలతో శాశ్వతముగా నందురు. అల్లాహ్ ఆ స్థానములో గౌరవ ప్రదమైన ప్రత్యేక స్థానమునాక్రమింతురు."
(శుక్రవారపు సందేశము-13 డిసెంబర్ 1935)

తహరీకె జదీద్ ద్వారా ప్రపంచమంతట సత్య సందేశమును అందించి జమాఅతె అహ్మదియ్య పొందిన గౌరవమును చర్చించుచు 1953 శుక్రవారపు సందేశములో హుజూర్ ఇట్లు నుడివిరి.

"ఇంతవరకు ఎవడూ పొందలేని గర్వము మీకు లభించినది. మీ బద్ధ శత్రువు కూడ నిరాకరించుటకు సాహసించలేదు. ఈ ఘనతను నిలబెట్టుటమేగాక తహరీకె జదీద్‌లో పోటిపడి పాల్గొని ఈ కార్యము విస్తరింపజేయుడు."

ఒకప్పుడు భారతదేశపు బీదసాద అహ్మదీయులు మేకలు అమ్మి, బట్టలమ్మి నెలల తరబడి రూపాయి, రెండు రూపాయలు కూడబెట్టి ప్రపంచములోని 46 దేశాలలో అహ్మదియ్యత్ సందేశమును అందించియుండిరి. ఇంతేగాక దేశ విభజన వరకు తమ జీవితములను అంకితమొనర్చి ఈ దేశములలో పనిచేయువారి అవసరములన్నియు పూర్తి చేసియుండిరి. కాని ఇప్పుడు మనకు అప్పగించిన నేపాల్, భూటాన్ రెండు

చిన్న దేశాలు, ఒక రాష్ట్రము సిక్కిం అవసరాలను పదవవంతు కూడ పూర్తి చేయలేకపోతున్నాము. **اَلدَّال عَلَى الْخَيْر كَفَاعِلِهٖ** సందేశహరుని ఆదేశము ప్రకారము ఈ క్రింది అంశములను పూర్తి చేయుట అవసరము.

1) తహరీకె జదీద్ ప్రాముఖ్యత, అవసరములను జమాఅత్ లోని స్త్రీ పురుషులు, బాలబాలికలకు స్పష్టముగా తెలిపి ప్రతి ఒక్కరిని ఈ గొప్ప ఉద్యమములో పాల్గొను నట్లు చేయవలెను. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు ఈ క్రింది సందేశమును అందించవలెను.

"దీనిలో పాల్గొనుట ప్రతి అహ్మదీయుని కర్తవ్యము. దీనిలో పాల్గొనని అహ్మది అహ్మదియ్యత్, ఇస్లాంలో బలహీనునిగా పరిగణించబడును. ఎందుకనగా ఇస్లాం సేవకొరకు ఖర్చు చేయుకోరిక లేని వాడు ఇస్లాంను గాని అహ్మదియ్యత్‌ను గాని స్వీకరించుట వ్యర్థమే. (బదర్– 4 జనవరి 1954)

2) తహరీకె జదీద్‌లో ధనత్యాగాలు చేసినవారి ద్వారానే అహ్మదియ్యత్ సందేశము మీకందినదని క్రొత్తగా చేరినవారికి తెలిపి వారికి మీరు కూడ ఇందులో పాల్గొని ఈ సందేశమును ముందుకు పంపిన వారగుదని వారిని ప్రోత్సహించవలెనని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ కోరిరి.
(5 నవంబర్ 2004 శుక్రవారపు సందేశము)

3) తహరీకె జదీద్ మొదటి విడుతలో పాల్గొని కీర్తి శేషులైన వారి వారసులకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహిమహుల్లాహు గారి ఈ సందేశమును తెలియజేయవలెను.

"మొదటి, రెండవ విడత లో పాల్గొనిన వారి ఖాతాలను కొనసాగించవలెను. వారి సంతానము వారి చందాలను చెల్లించుచుండవలెను."
(ఖుత్బాతె తాహిర్ మొదటి సంపుటి–పేజీలు 252,256)

4) సయ్యదనా హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు క్రింది

ఆదేశముల ప్రకారము జమాఅత్‌లోని ప్రతి సంపపాదించువాడు తహరీకె జదీద్‌లో త్యాగము చేయునట్లు తగు విధముగా ప్రోత్సహించవలెను. అనగా ఒకడు నెల ఆదాయములోని సగ భాగము చెల్లించినచో అది చాలా మంచి త్యాగమనుపించును. నెల ఆదాయము మొత్తము అనగా వందకు వంద చెల్లించినచో అతడు కష్టములు భరించి త్యాగము చేసెనని మేము భావింతుము. (శుక్రవారపు సందేశము 4 డిసెంబర్ 1953)

ఇదియుననిరి. "మిత్రులు ఇందులో అధిక చందాలు వ్రాయించి తొందరగా చెల్లించుటకు ప్రయత్నించవలెను." (సబీలుర్రషాద్-పేజి-210)

5) తహరీకె జదీద్ జోనల్, జమాఅతి కార్యదర్శులందరు హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు క్రింది ఆదేశమును దృష్టియందుంచుకొని మనస్ఫూర్తిగా, బాధ్యతాయుతముగా వ్యవహరించవలెను. వారిట్లనిరి.

"తహరీకె జదీద్ కార్యకర్తలందరు శ్రద్ధ వహించవలసినదేమనగా వారు జాగరూకులై తమ స్థానమును గుర్తించవలెను. అల్లాహ్ వారికి రెండు, మూడింత పుణ్యమును ప్రసాదించియున్నాడు. ఎందుకనగా వారు చందాలు స్వయముగా చెల్లించుచు ఇతరుల నుండి వసూలు చేసిన చందాల పుణ్యమే గాక ఇతరుల నుండి వసూలు చేసిన చందాల పుణ్యము కూడ లభించును. అల్లాహ్ తన అనుగ్రహ ద్వారాలను ఈ విధముగా తెరిచిపెట్టి నప్పుడు ఒకడు సోమరితనమునుపయోగించినచో అతని స్థితి చాలా విచారకరముగా నుండును." (అల్‌ముస్లెహ్ 13 జనవరి 1953)

కేంద్ర ప్రతినిధులుగా మీరు వకాలతె మాల్‌కు ఈ పద్ధతిలో పూర్తిగా సహకరించి హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అనుహు ఈ గొప్ప శుభవార్తలోని అధిక భాగమునకు ప్రాతులగుదురుగాక!

"హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ప్రార్థించియున్నారు.

ఓ అల్లాహ్! నా ధర్మ సేవలో పాల్గొనువారికి తమ అనుగ్రహ వర్షము కురిపించుము. కష్ట నష్టముల నుండి అతనిని కాపాడుము. కనుక ఈ ఉద్యమములో పాల్గొనువానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రార్థనలో నుండి కూడ భాగము లభించును. నా ప్రార్థనలనుండి భాగము పంచుకొనును." (అల్‌ఫజల్ 4 డిసెంబర్ 1937)

అల్లాహ్ మీరందరికి దీని భాగ్యము ప్రసాదించుగాక! ఫలితముగా మీరందరికి తమ అపార దయానుగ్రహ శుభములకు వారసులుగా చేయుగాక! ఆమీన్-بِرَحْمَتِكَ يَاأَرْحَمَ الرّٰحِمِيْنَ-

کام مشکل ہے بہت منزلِ مقصود ہے دور
اے مرے اہلِ وفا سست کبھی گام نہ ہو

అనగా కార్యము చాలా కష్టముతో కూడుకున్నది. గమ్యము చాలా దూరమున్నది. కావున ఓ విశ్వాసులారా! అలసత్వము వహించకుము.

MUBALLIGHEEN AUR MOALLIMEEN KIRAAM
KI KHIDMAT MAIN

# *CHAND GUZARISHAAT*

By

*KHURSHEED AHMAD ANWAR*

*TRANSLATED BY*
*SK. IBRAHIM NASIR*

*PUBLISHER*
WAKALAT-E-MAAL TEHRIK-E-JADEED
ANJUMAN AHMADIYYA BHARAT - QADIAN

*PRINTED AT*
FAZLE-E-UMAR PRINTING PRESS QADIAN